

నవభూమి
తెలంగాణ
అనుబంధం
21 నవంబర్,2024 గురువారం పేజీలు:4
www.epaper.navabhoomi.in


### మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం

# అధ్యక్షులుగా నోముల శ్రీకాంత్

- పార్టీలకు అతీతంగా బీసీల సంక్షేమం కోసం కృషి చేస్తా
- జిల్లా అధ్యక్షులు నోముల శ్రీకాంత్





**మెదక్ ప్రతినిధి-నవభూమి** బీసీల సంక్షేమం కోసం జిల్లాలోని పార్టీలకతీతం గా నిరంతర కృషి చేస్తానని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నోముల శ్రీకాంత్ పేర్కొన్నారు. నిన్న జరిగిన బిసి సంక్షేమ సంఘం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా నోముల శ్రీకాంత్ ఎన్నిక చేస్తున్నట్లు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నోముల శ్రీకాంత్ మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం పార్టీలకు అతీతంగా జిల్లాలో పర్యటించి బీసీలను చైతన్యవంతులుగా మార్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే త్వరలోనే మండల, గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి బీసీలకు జరుగుతున్న అన్యాయంపై భారీ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్ష పదవికి సహకరించిన జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మరియు మాజీ అధ్యక్షులు గంగారం,రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చింతల నర్సింలు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు మల్లేశం మరియు కమిటీ బాధ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

### గ్రంథాలయాలను

# సద్వినియోగం చేసుకోవాలి





# చలో లగచర్ల

- మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ ఆధ్వర్యంలో
- లగచర్లకు బయలుదేరిన గిరిజన నాయకులు



**కల్వకుర్తి ,నవంబర్ 20,(నవభూమిప్రతినిధి):**-లగచర్లలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు కల్వకుర్తి నియోజకవర్గం నుండి కడ్తాల్,ఆమనగల్,మాడుగుల,తలకొండపల్లి మండలాల నుండి మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన నాయకులు లగచర్లకు బయలుదేరారు. అల్లుడి స్వలాభం కోసం అమాయకపు గిరిజనుల నుండి భూములు లాక్కోవడానికి గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి అనేక రకాల ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ మానుకొని గిరిజనుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్యాయం జరుగుతున్న గిరిజనులకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మొన్న లగచర్లలో ఎస్టీ కమిషనర్ బృందం పర్యటిస్తే వారిని కల్వకుండా పోలీసులు అడ్డుకున్నారని,అన్యాయం పై ప్రశ్నిస్తే అమాయకపు గిరిజనులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. లగచర్లలో గిరిజనులపై జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్రస్థాయి గిరిజన మంత్రులు, నాయకులు,గిరిజన సంఘాలు స్పందించాలని కోరారు. రేవంత్ సర్కార్ గిరిజనులపై ఇదే రకమైన ధోరణి కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా రోజుకొక విధంగా నిరసనలు దీక్షలు చేపడతామని హెచ్చరించారు. లగచర్లలో గిరిజనులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకునేందుకు ఈరోజు వారిని కలవడానికి కడ్తాల్ నుండి గిరిజన నాయకులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మాడుగులు మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్, ఆమనగల్ మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్, మాజీ ఎంపిటిసి నాగులు,మాజీ ఎంపిటిసి లచ్చిరా నాయక్,పిఎసిఎస్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్లు తులసి రామ్ నాయక్ లోకేష్ నాయక్ హరిచంద్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ రమణ, శారద పాండు, మాజీ డైరెక్టర్ రమేష్, మాజీ వార్డు సభ్యులు సౌజన్య రాజు నాయక్, శ్రీను నాయక్ అంజి నాయక్ మోతిలాల్ నాయక్ శ్రీను నాయక్ జగన్ సక్రు నాయక్ నాయకులు పాల్గొన్నారు.



## ఓజేటి సెంటర్లను సందర్శించిన ప్రిన్సిపాల్ రామిరెడ్డి





**కల్వకుర్తి,నవంబర్ 20,(నవభూమి ప్రతినిధి):**–కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన వొకేషనల్ విద్యార్థులు ఆన్ జాబు ట్రైనింగ్ లో భాగంగా వివిధ ఓజేటి సెంటర్లలో ట్రైనింగ్ పొందుతున్న విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డిసందర్శించడం జరిగింది.సీనియర్ లెక్చరర్స్ రమాకాంత్,శ్రీనివాస్ రెడ్డి పర్యావేక్షణలో విద్యార్థుల యొక్క పనితనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామిరెడ్డిమాట్లాడుతూ,ప్రభుత్వ కళాశాల వొకేషనల్ విద్యార్థులు చదువుతో పాటుగా చక్కటి క్రమశిక్షణతో ఆన్ జాబ్ ట్రైనింగ్ లో మంచి ప్రతిభను కనబరుస్తు వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు.ఓ జే టి సెంటర్లను సందర్శించిన వారిలో కళాశాల ప్రిన్సిపాల్ వేణయ్య,లైబ్రేరియన్ లక్ష్మీ కాంత్ సాగర్, సదానందం గౌడ్,విద్యార్థులు సయ్యద్ కలీం,ప్రభు కుమార్,ఉమామహేశ్వర్,హేమంత్ రెడ్డి,ముజాఫర్,జానీ బాబా పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఒకని మృతి

### నివాళులు అర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి నవంబర్ 20 (నవభూమి):** రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారుడు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలినేని శ్యాం సుందర్ రావు . బుధవారం ఉదయం గుండె పోటుతో మరణించగా, వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన.రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు గోపాల్ రావు ,కర్ర రవీందర్ రెడ్డి, వేణుగోపాల్, ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, సత్తయ్య, పూస మధు ,కొమ్మురాజు, మహేష్, శ్రీధర్, గోపి, యూసుఫ్ (ఆర్టిస్ట్ ),పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.





# సమస్యలో 'సంక్షేమ' హాస్టల్స్

- బాలుర హాస్టల్లో బెడ్లు లేక హాస్టల్ విద్యార్థుల అవస్థలు
- ఒకే బెడ్‌పై ఇద్దరు విద్యార్థులు పడుకుంటున్న వైనం
- హాస్టల్లో ఏళ్ల తరబడిగా తీరని సమస్యలు
- ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహాల దుస్థితి
- సమస్యలు ఇలాగే ఉంటే మేము హాస్టల్లో ఉండేది ఎలా?














**కల్వకుర్తి,నవంబర్20,(నవభూమి ప్రతినిధి):**–ఒకప్పుడు విద్యార్థులతో నిండుగా ఉండే బిసి హాస్టల్ నేడు విద్యార్థులు లేక తెల్లబోయింది. సరిపడా వసతులు లేక విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారు.దీంతో హాస్టల్ లో ఉండడానికి విద్యార్థులు ఇష్టపడడం లేదు.ప్రస్తుతం బీసీ హాస్టల్ లో 30 మంది విద్యార్థులకు మించడం లేదు.కొన్ని హాస్టల్లో మాత్రం ఇన్చార్జి వార్డెన్ లతోనే హాస్టలను నెట్టుకొస్తున్నారు.క్రమేనా హాస్టల్స్ కనుమరుగ అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది.పాలకులు గాని సంబంధిత అధికారులు గానీ ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.సమస్యలతో పాటు విద్యార్థుల క్రమశిక్షణ పై శ్రద్ధ చూపేవారు లేకపోవడంతో తమ పిల్లలను హాస్టల్స్ లో చదివించడానికి తల్లిదండ్రులు ఇష్టపడడం లేదు.చాలామంది విద్యార్థులు నిత్యం పరిసర గ్రామాల నుంచి వెళ్తున్నారు తప్ప హాస్టల్స్ లో ఉండడానికి సుముఖత చూపడం లేదు.ముందుకు సాగని చదువులు కొన్నేళ్ల కిందట నిర్మించిన ఈ హాస్టల్ భవనంలో తలుపులు,కిటికీలు,బాత్ రూమ్ తలుపులు,సరిగా లేవు,చలికాలంలో విద్యార్థులు కిటికీలకు బట్టలు అడ్డుగా కడుతూ కాలం ఎలా తీస్తున్నారు.స్నానపు గదులు,మరుగుదొడ్లు తలుపులకు గడియలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.హాస్టల్లో కొన్నిచోట్ల కిటికీలు, తలుపులు పగిలిపోయి ఉన్నాయి,హాస్టల్ మెయిన్ ద్వారం గేటు శిధిలావస్థకు చేరుకుంది.మరుగుదొడ్ల మ్యాన్ హోల్స్ పగిలిపోయి దుర్వాసనతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు.మరుగుదొడ్ల మ్యాన్ హోల్ పగిలిపోయిన దగ్గర తూతూ మంత్రంగా రాతిబండలతో కప్పి చేతులు దులుపుకున్నారు. విద్యార్థులు హాస్టల్లో పడుకోవడానికి బెడ్స్ లేక ఒకే బెడ్ పై ఇద్దరు విద్యార్థులు నిదురిస్తున్నామని, విద్యార్థులు తమ సమస్యను ఎవరు పట్టించుకోవడంలేదని హాస్టల్ విద్యార్థులు తెలియజేశారు.చలికాలంలో స్నానాలకు ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు హాస్టల్ విద్యార్థులు ప్రొద్దున్నే లేచి స్నానాలు చేసి పాఠశాలలకు వెళుతుంటారు.ఈ తరుణంలో ముందే చలికాలం హాస్టల్లో వేడి నీటి వసతి లేక చల్లటి నీటితో స్నానాలకు చేస్తూ ఇబ్బందులు పడుతున్నామని, హాస్టల్లో వేడి నీటి మిషన్ ఉంది.కొన్ని నెలల కిందట మిషన్ రిపేర్ కు వచ్చింది.ఈ మిషన్ రిపేర్ కొచ్చినా కూడా హాస్టల్ యజమాన్యం నేటి వరకు కూడా రిపేరు చేసి వినియోగంలోకి తేకపోవడంతో విద్యార్థులు చలికి తట్టుకోలేక పోతున్నామని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.ఇకనైనా హాస్టల్ యజమాన్యం తక్షణమే స్పందించి విద్యార్థులకు వేడి నీటి వసతి కల్పించి,ఇతర సమస్యలను తీర్చాలని హాస్టల్ విద్యార్థులు కోరుతున్నారు.హాస్టల్లో ప్రహరీ గోడకు ఆనుకొని డ్రైనేజీ పేరుకుపోయింది.డ్రైనేజీ వాసన వల్ల విద్యార్థులు అన్నం కూడా తినలేక పోతున్నామని ఆవేదన చెందుతున్నారు,సంబంధిత అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదని ఇలాగే ఉంటే రోగాల బారిన పడతామని అంటున్నారు,అక్కడే డ్రైనేజీ పేరుకుపోయి ఉండటంతో హాస్టల్ విద్యార్థుల ఇక్కడి పరిసరాలనే ఉంటారు కాబట్టి నిర్వాహకులు ఆ డ్రైనేజీని శుభ్రపరచాలని విద్యార్థులు కోరుతున్నారు.తక్షణమే హాస్టల్ యజమాన్యం విద్యార్థుల సమస్యలపై స్పందించి పరిష్కరించాలని విద్యార్థులు

## రుసుంపల్లి గ్రామంలో 12వ రోజు సర్వే చేసిన ఎన్యుమరేటర్

**గండీడ్–నవభూమి** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని రుసుంపల్లి గ్రామంలో పన్నెండవ రోజు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే చేయడం జరిగింది.కార్యక్రమంలో ఎన్యుమరేటర్ పగిడ్యాల్ బోరు కృష్ణయ్య టీచర్ , బూర్జుకాడి అంజిలయ్య, బూర్జుకాడి మైబు చిట్యాల సాయిలు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా ఐక్యత ఫౌండేషన్

### పేదల కంటి చూపులో ఫౌండేషన్

### ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరం





**కల్వకుర్తి,నవంబర్ 20,(నవభూమిప్రతినిధి):-** ఉచిత కంటి వైద్య శిబిరం రెండవ రోజు నిర్విరామంగా కొనసాగుతుంది.ఐక్యత ఫౌండేషన్ ఉచిత కంటివైద్య శిబిరాన్ని సందర్శించిన ఆమనగల్ ప్రభుత్వ దవాఖానా సూపరిండెంట్ తిరుపతిరెడ్డి మరియు కంటి వైద్య నిపుణులు డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ,నిస్వార్థ సేవ చేస్తూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవలు అభినందనీయం కొనియాడారు.వీరితో పాటు శిబిరాన్ని సందర్శించిన ఫౌండేషన్ ఎగిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రాంత ప్రజల కోసంఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు టాస్క్ సి.ఓ.ఓ.సుంకిరెడ్డిరాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఈ ఉచిత కంటి వైద్య శిభిరం ఈ నెల నవంబర్ 27 వ తేది వరకు ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు కొనసాగుతుందని రెండవ రోజు విజయవంతంగా కొనసాగిన ఉచిత కంటి శిబిరంలోరెండవ రోజు సాయంత్రానికి 360 మందికి పైగా పరీక్షలు నిర్వహించగా దాదాపు 250 మంది వరకు కంటి అద్దాల పంపిణీ చేశామని,30 మంది పేషంట్లు రెండవ రోజు కంటి శుక్లాల సర్జరీకి సెలెక్ట్ కావడం జరిగిందని తెలియజేశారు.ఇంకా ఏడురోజుల పాటు కొనసాగే ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్నినియోజకవర్గ ప్రాంత ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలోఆమనగల్ ప్రభుత్వ దవాఖానా సూపరిండెంట్ ట్ తిరుపతి రెడ్డి,డా.చంద్ర శేఖర్ తో పాటు ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ ప్రసాద్ రెడ్డి మరియుఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,చంద్ర శేఖర్,మల్లయ్య,మల్లేష్ నాయక్,కొండల్ యాదవ్, రమేష్ నాయక్,కొండల్ రెడ్డి,రఘు,యాదయ్య,శేఖర్,శ్రీపతి, రవి యాదవ్,అభినవ్ రెడ్డి,శ్రీను,మహేష్,మల్లేష్ నాయక్,కళ్యాణ్,భాస్కర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# చలికాలంలో జాగ్రత్తలు పాటించండి: డాక్టర్ ప్రదీప్ రావు



**పాపన్నపేట-నవభూమి:** చలి తీవ్రత పెరుగుతున్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని మండల పరిధిలోని పొడిచన్ పల్లి ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. ప్రదీప్ రావు సూచించారు. బుధవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో చిన్నపిల్లలు, వృద్ధులు బయటికి రావద్దని సూచించారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు ఉన్ని వస్తువులు ధరించాలన్నారు. ఎవరైనా వ్యాధుల బారిన పడితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

### ప్రజాపాలన విజయోత్సవాలపై ప్రచార కళాయాత్ర కళాకారులచే

# గ్రామాల్లో ప్రచారం చేయండి

## జిల్లాకలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్ నవంబర్ 20 నవభూమి జిల్లా ప్రతినిధి** ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రజా పాలన ప్రచార కళా యాత్ర కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. వికారాబాద్ జిల్లాలో మంగళవారము నుండి ప్రజా పాలన-విజయోత్సవాలు ప్రారంభమయ్యాయి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడుస్తున్న సందర్భంగా ఈ విజయోత్సవాలు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ జెండా ఊపి ప్రజా పాలన విజయోత్సవాల ప్రచార కళా యాత్ర వాహనమును ప్రారంభించారు.విజయోత్సవాలలో భాగంగా జిల్లాలోని తెలంగాణ సాంస్కృతిక కళాకారులు నేటి నుంచి డిసెంబర్ 7 వరకు ప్రతిరోజు 3 మేజర్ గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలు కళా ప్రదర్శనల ద్వారా ప్రచారం నిర్వహించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గ్రామ, మున్సిపల్ వార్డుల్లో విస్తృతంగా టీఎస్సెస్ కళాకారులు తమ ఆటా పాటలు, ద్వారా అవగాహన కల్పించడం ఈ కళా యాత్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ విజయోత్సవ కళా యాత్ర ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.జిల్లా లో కళాకారులు ప్రభుత్వం అమలు జరుపుతున్న పథకాలపై పాటలు పాడుతూ ప్రజా కళా యాత్రను ముందుకు తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమం లో జిల్లా పౌర సంబంధాల అధికారి ఎ.చెన్నమ్మ , సహాయ పౌర సంబంధాల అధికారి ప్రభాకర్, డి డబ్ల్యు ఓ కృష్ణవేణి, సాంస్కృతిక శాఖ కళాకారుల బృందం, జిల్లా పౌర సంబంధాల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే





**ఆసిఫాబాద్ నవంబర్ 20, నవభూమి న్యూస్ :** అనంతమైన విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి జిల్లాలో గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని, గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలని అన్నారు. గ్రంథాలయాలలో మన ప్రాచీన చరిత్ర, దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులు, దేశాభివృద్ధికి అలుపెరగని కృషిచేసిన మహానుభావుల చరిత్రకు సంబంధించిన పుస్తకాలు, ప్రపంచాన్ని నడిపిస్తున్న సైన్స్ కు సంబంధించిన పుస్తకాలు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమయ్యే పుస్తకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పొందవచ్చని, పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి గ్రంథాలయాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ గ్రంథాలయంలో పాఠకుల కొరకు, పోటీ పరీక్షల అభ్యర్థుల కొరకు అవసరమైన పుస్తకాలు, పత్రికలు, మెటీరియల్ ను అందుబాటులో ఉంచడం జరిగిందని, వీటిని సద్వినియోగం చేసుకొని ఇటీవల జరిగిన డి.ఎస్.సి., గ్రూప్-4, పోలీస్ ఉద్యోగాలలో దాదాపు 20 మంది వరకు ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు, యువత భవిష్యత్తుకు అవసరమైన సలహాలు, సూచనల కొరకు వారంలో ఒక గంట కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనం, మ్యూజికల్ చైర్, పుస్తకాల ప్రదర్శన, వ్యాసరచన, కవి సమ్మేళనం, పాటల పోటీలు, రంగోలి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి సరిత, మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, జిల్లా పరీక్షల అధికారి ఉదయ్ బాబు, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, గ్రంధాలయ అధికారులు సదానందం, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



# మతిస్థిమితం లేని వృద్ధుడు ఆత్మహత్య



**పాపన్నపేట-నవభూమి:** మతిస్థిమితం సరిగా లేని ఓ వృద్ధుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పొడ్చన్ పల్లి తండాలో చోటు చేసుకుంది.ఏఎస్ఐ సంగన్న కథనం మేరకు వివరాలు...తండాకు చెందిన పాల్య భద్యా (68) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.గత ఏడాది నుండి మతిస్థిమితం కోల్పోయాడు.ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఇంట్లో నుండి బయటకు వెళ్లాడు.రాత్రి అయినా తిరిగి రాకపోయే సరికి కుటుంబీకులు చుట్టుపక్కల వెతికారు.రాత్రి సమయంలో తండా సమీపంలో వేప చెట్టుకు ఉరి వేసుకొని ఉన్న భద్యా మృతదేహం కనిపించింది.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.కుమారుడు శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి



**కల్వకుర్తి.నవంబర్ 20,(నవభూమి ప్రతినిధి):**-వెల్దండ మండలానికి చెందిన రేడియో మెకానిక్ లక్ష్మయ్య తండ్రి రామచంద్రయ్య ఆకస్మితంగా మరణించడం జరిగింది.ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ జాతీయ బీసి కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి రామచంద్రయ్యభౌతిక దేహాన్నికి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. భవిష్యత్తులో మృతుడి కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసానిచారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 41 రోజులు కఠోర నియమాలతో దీక్ష పూర్తి చేసి శబరిమలై కి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**వికారాబాద్ నవంబర్ 20 నవభూమి జిల్లా ప్రతినిధి** మోమిన్ పేట మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వాములు మాల బని 41 రోజులు దీక్ష చేసిన అనంతరం బుధవారం నాడు బక్కప్ప మందిరంలో ఇరుముడులు కట్టుకొని కేరళ రాష్ట్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దర్శనం కోసం ఇరుముడి సమర్పించడానికిబయలుదేరారు. మండల దీక్షలు లతో అయ్యప్ప స్వామికి 41 రోజు లు ప్రతీక పూజలు అభిషేకాలు చేసి బయలుదేరినారు. ఈ గురు స్వాములు సుధాకర్. ప్రభాకర్ రెడ్డి. లడ్డు. శ్రీనివాస్ రెడ్డి.స్వాములు ఇరుముడులు కట్టి నారు శ్రీ శనీశ్వర ఆలయము నుండి శ్రీ హనుమాన్ మందిరం వరకు ర్యాలీగా పురవీధుల గుండా తిరుగుతూ శబరిమలకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు.మహిపాల్ రెడ్డి.రాజు. శ్రీనివాస్. మణికంఠ. లక్ష్మారెడ్డి.భక్తులు.పాల్గొన్నారు



# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

- కంటి చూపు లేనిదే మానవ జన్మ సాధ్యం కాదు
- అమెరికన్ లేజర్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఓబులేష్





**వికారాబాద్ నవంబర్ 20 నవభూమి జిల్లా ప్రతినిధి** ఉచిత మెగా కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని అమెరికా లేజర్ కంటి ఆసుపత్రి డా ఓబులేష్ అన్నారు. మోమిన్ పెట మండల పరిధిలోని గోవిందపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణంలో విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసు కోవాలని అన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. కంటి వైద్య కు సంబంధించి ఆపరేషన్కు45 వేల రూపాయలు అవుతాయని. అదే మా ఆసుపత్రిలో మాత్రం పదిహేను వేల రూపాయలతో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైతే ఆపరేషన్ చేయిస్తామని అన్నారు. 150 మంది ఉచిత కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారని అన్నారు. అందులో కొందరికి ఐ డ్రాప్స్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇప్పటికీ మల్లారెడ్డి గూడ. రామ్నాథ్ గూడు పల్లి లలో రెండు గ్రామాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని అన్నారు. మా ఆస్పత్రి ద్వారా మూమెంట్ పేట్ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు మా ఆస్పత్రి ద్వారా ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటుచేసి వైద్యం అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అమెరికన్ ఐస్ ఆస్పత్రి డాక్టర్ వెంకట్. నవీన్ కుమార్. సందీప్ కుమార్.మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి. బసవరాజ్. ఆగమయ్య విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన,,

# జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

- ఒక కేంద్రంలో ఒకే రకమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి
- దొడ్డు, సన్నాలు ఒకే దగ్గర కొనుగోలు చేయడానికి అనుమతి లేదు: జిల్లా కలెక్టర్

**వీపనగండ్ల నవంబర్ 21 నవభూమి** బుధవారం శ్రీరంగాపురం మండల పరిధిలో శ్రీ రంగాపూర్, నాగరాల గ్రామాల్లో, పెబ్బేరు మండల పరిధిలోని చెలిమిళ్ల లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ,,, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యంలో తేమశాతం నిర్దేశించిన స్థాయిలో వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చెయ్యాలి, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా టెంట్ వేసి, ఫ్లెక్సీ కట్టడంతో పాటు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం క్లీనింగ్ విషయంలో రైతులకు అవగాహనా కల్పించాలని ఇంచార్జి లకు, వ్యవసాయ అధికారులకు సూచించారు. ఒక కేంద్రంలో ఒకే రకమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, దొడ్డు, సన్నాలు ఒకే దగ్గర కొనుగోలు చేయడానికి అనుమతించేది లేదని చెప్పారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యంలో తాలు లేకుండా చేసేందుకు ఫ్యాన్లు, సహా సరిపడు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు కచ్చితంగా ఉండాలని, లేని పక్షంలో మార్కెటింగ్ అధికారిని సంప్రదించాలని సూచించారు.రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వారికి వేగంగా నగదు చెల్లింపులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు, తాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎఫ్.ఏ.క్యూ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత, వెనువెంటనే లోడింగ్ జరిగి అన్లోడ్ చేసుకుంటేనే రైతులకు నగదు పడుతుందని, కాబట్టి డేటా నమోదు వేగంగా జరగాలన్నారు. పీపీసీ ఇంచార్జిలు సన్న రకం ధాన్యాన్ని గుర్తించడంలో అవగాహన కలిగి ఉండాలన్నారు. లిరైస్ మిల్లులను సందర్శించిన కలెక్టర్ శ్రీరంగాపూర్ మండల పరిధిలోని అల్ హాజీ ఆగ్రో ఇండస్ట్రీస్, పెబ్బేరు మండల పరిధిలోని శ్రీ సప్తగిరి ఇండస్ట్రీస్ ను కలెక్టర్ సందర్శించారు. పీపీసీ ల నుంచి వచ్చే ధాన్యం దింపుకోవడంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయం పై ఆరా తీశారు. పీపీసీ ల నుంచి వచ్చే ధాన్యం తేమ శాతం సరిగ్గా ఉంటుందా లేదా అని చెక్ చేశారు. మిల్లర్లు ధాన్యం దింపుకున్న తర్వాత తప్పకుండా ట్రక్ షీట్ పత్రాన్ని ఫోటో తీసి పిపిసికి పంపాలని సూచించారు. వారు ఫోటో పంపితేనే రైతులకి సకాలంలో నగదు అందుతుందని, లేదంటే రైతులకు నగదు అందడంలో ఆలస్యం అవుతుందని చెప్పారు. కాబట్టి రైతులకు ఇబ్బంది కలగకుండా మిల్లర్లు ధాన్యం అన్లోడ్ చేసుకున్నట్లుగా ట్రక్ షీట్ ఫోటో పంపాలన్నారు.ఎఫ్ సి ఐ కి ఇవ్వాల్సిన పెండింగ్ సీఎంఆర్ త్వరగా అప్పగించాలన్నారు. సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, శ్రీరంగాపూర్ తాసిల్దార్ మురళి, పెబ్బేరు తహసిల్దార్ లక్ష్మి, వ్యవసాయ అధికారులు, పీపిసి ల ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు.



